క్లుప్తంగా

అనుచిత వ్యాఖ్యలు తగవు

లావేరు: జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ వలంటీర్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని తక్షణమే వలంటీర్లకు క్షమాపణ చెప్పాలని వైఎస్సార్ సీపీ భూత్ కమిటీ మాజీ మండల కన్వీనర్ లుకలాపు అప్పలనాయుడు, పెదలింగాలవలస పంచాయతీ సర్పంచ్ లుకలాపు యశోద డిమాండ్ చేశారు. పెదలింగాలవలసలోని జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ వలంటీర్ వ్యవస్థకు దేశ వ్యాప్తంగా ప్రశంసలు అందుతుంటే ఇలా అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. సమావేశంలో మాజీ సర్పంచ్‌లు శివాంగం నాగరాజు, గొర్లె రామినాయుడు, నాయకులు యందవ శ్రీనివాసరావు, ఇప్పిలి కృష్ణ, చందక నాగరాజు, పతివాడ గురునాయుడు, మీసాల నారాయణరావు, గొర్లె రామకృష్ణ పాల్గొన్నారు.

నేటి నుంచి 'సాగర్ కవచ్'

గార: తీర ప్రాంతం గుండా అక్రమ చొరబాట్లు నిరోధించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా బుధ, గురువారాల్లో 'సాగర్ కవచ్'ను నిర్వహిస్తున్నట్లు కళింగపట్నం మెరైన్ పోలీస్‌స్టేషన్ సీఐ గోవిందరావు తెలిపారు. మంగళవారం సిబ్బందికి సూచనలిచ్చారు. ఏఎస్ఐ జగన్మోహన్‌రావు పాల్గొన్నారు.

జనాభా నియంత్రణ పాటించాలి

శ్రీకాకుళం అర్బన్: సమాజ శ్రేయస్సుకు మానవ వనరులు ఎంతో అవసరమని, అదే సమయంలో జనాభా నియంత్రణకు కృషి చేయాలని నగర కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మంగళవారం లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో శ్రీకాకుళంలోని సన్ డిగ్రీ కళాశాలలో సదస్సు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

బ్యాడ్మింటన్ క్రీడాకారిణికి అభినందనలు

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఈ నెల 9,10 తేదీల్లో ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో జరిగిన జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో శ్రీకాకుళం నగరానికి చెందిన బలగ లక్ష్మీహర్ష ప్రతిభ చూపించారు. దీంతో జేసీ ఎం.నవీన్ హర్షను మంగళవారం తన చాంబర్‌లో అభినందించారు. త్వరలో బీహార్ రాష్ట్రంలో గయలో జరగనున్న జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు లక్ష్మీహర్ష అర్హత సాధించారు.

ఇరువర్గాల కొట్లాట

రణస్థలం: ఎన్‌జీఆర్‌పురం పంచాయతీ గురయ్యపేట, చీకటిపేట గ్రామాలకు చెందిన వైఎస్సార్‌సీపీ, టీడీపీ వర్గీయులు మంగళవారం కొట్లాటకు దిగారు. చిత్తూరు జిల్లా మదనపల్లికి ఇరువర్గాల వారు చేపల పని నిమిత్తం వెళుతుంటారు. అక్కడ జరిగిన గొడవ నేపథ్యంలో ఈ కొట్లాట జరిగింది. సమాచారం తెలుసుకున్న ఎస్సై జి.రాజేష్ ఘటన స్థలానికి వెళ్లి ఇరువర్గాలను చెదరగొట్టారు. కేసులు నమోదు చేసి పోలీస్ పికెట్ పెట్టామని ఎస్సై తెలిపారు.

విద్యుత్ షాక్‌తో కార్మికుడి మృతి

చీపురుపల్లిరూరల్: నాగంపేట వద్ద ఏపీఈపీడీసీఎల్ పరిధిలో వ్యవసాయ విద్యుత్ నిర్వహణ పనులు చేస్తున్న క్రమంలో విద్యుత్‌షాక్ తగిలి రణస్థలం మండలం కొండములగాం గ్రామానికి చెందిన బొంతు పైడితల్లి(45) మృతిచెందాడు. ఈ సంఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. 11కేవీ విద్యుత్‌లైన్‌కు సంబంధించి విద్యుత్ సరఫరా నిలిపివేసే క్రమంలో ఎల్‌సీ తీసుకోవాలని లైన్‌మన్ చెప్పడంతో పైడితల్లి స్తంభం ఎక్కాడు. ఈ క్రమంలో విద్యుత్ షాక్‌కు గురై కింద పడిపోయాడు. తోటి కార్మికులు వెంటనే చీపురుపల్లి ప్రభుత్వాస్పత్రికి తీసుకువెళ్లినప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు వైద్యాధికారులు ధ్రువీకరించారు.

15 నుంచి జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

శ్రీకాకుళం న్యూకాలనీ: గ్లోబల్ న్యూరోకేర్ జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలను విజయవంతం చేయాలని బాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షుడు కిల్లంశెట్టి సాగర్ పిలుపునిచ్చారు. గ్లోబల్ న్యూరోకేర్ మల్టీస్పెషాలిటీ హాస్పటల్ ఎండీ డాక్టర్ దేవరెడ్డి గౌతమ్ ప్రధాన స్పాన్సర్‌షిప్‌తో ఈ నెల 15, 16 తేదీల్లో శ్రీకాకుళం నగరంలోని శాంతినగర్‌కాలనీలో ఉన్న ఇండోర్ స్టేడియం వేదికగా పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అండర్-11, 13, 15, 17, 19 విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ నెల 14లోగా క్రీడాకారులు (9440255255) నంబర్‌కు ఫోన్‌చేసి ఎంట్రీలు నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ సీఈవో అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో ప్రధాన కార్యదర్శి మెట్ట అశోక్‌కుమార్, సీఈవో సంపతిరావు సూరిబాబు, ఉపాధ్యక్షులు బైరి దామోదరరావు, కేఎస్ఎన్ శైలానీ, గ్లోబల్ న్యూరోకేర్ ఎండీ డాక్టర్ డి.గౌతమ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంఈ రత్నాజీ, గూడేన సోమేశ్వరరావు, ప్రసాద్, మెండ శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

దీపావళిలో 'వైఎస్సార్ కంటి వెలుగు'

గార: గొంటి పంచాయతీ దీపావళిలో వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లో మంగళవారం వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించారు. ఆప్తాలమిక్ వైద్యాధికారి రామచంద్రరావు 62 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పలువురికి కళ్లద్దాల కోసం సిఫారసు చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం గౌరమ్మ, శ్రీనివాస్, విజయ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ సేవకులపై నిందలా?



రణస్థలం: పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వలంటీర్లు



ఎచ్చెర్ల క్యాంపస్: జాతీయ రహదారిపై నిరసన ర్యాలీ చేపడుతున్న వలంటీర్లు

- కరోనా వేళ అందించిన సేవలు గుర్తు లేదా..
- జి.సిగడాం, ఎచ్చెర్లలో పవన్ దిష్టిబొమ్మలను దహనం చేసిన వలంటీర్లు

జి.సిగడాం/ఎచ్చెర్ల క్యాంపస్/లావేరు/రణస్థలం: గ్రామ, వార్డు వలంటీర్లు మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారంటూ జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ చేసిన తీవ్రమైన వ్యాఖ్యలపై వలంటీర్లు మండిపడుతున్నారు. మంగళవారం జి.సిగడాం, ఎచ్చెర్ల, రణస్థలంలో పవన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అంతకుముందు ర్యాలీ చేపట్టి పవన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తప్పుడు ఆరోపణలకు తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్న వలంటీర్లు మహిళల కిడ్నాపర్లుగా అభివర్ణించటం దిగజారుడు తనానికి నిదర్శనమని పేర్కొన్నారు. తక్షణమే మహిళా కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని జె.ఆర్.పురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.



జి.సిగడాం: పవన్‌కల్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వలంటీర్లు

కరోనా వేళ ధైర్యంగా సేవలు..



కరోనా సమయంలో రోగి వద్దకు కుటుంబ సభ్యులు, బంధువులు ఎవరూ వెళ్లే వారు కారు. ఆ సమయంలో మేమే బాధితుల వద్దకు వెళ్లి సమాచారం సేకరించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. పవన్ కల్యాణ్, చంద్రబాబు ఇద్దరూ హైదరాబాద్‌లో హాయిగా ఉన్నారు. ప్రజల కష్టాలు తెలియని పవన్, చంద్రబాబునా వలంటీర్లపై ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదు.

– పెద్ది హిమబిందు, వలంటీర్, పాలఖండ్యాం, జి.సిగడాం మండలం

కుటుంబంలో పెద్ద దిక్కుగా..



వలంటీర్ అనేది మాకు ఉద్యోగం కాదు. కేవలం సామాజిక బాధ్యతగా 50 కుటుంబాలకు సేవలందిస్తున్నాం. గ్రామంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరవేస్తూ పెద్ద దిక్కుగా నిలిచాం. ప్రతి నెలా ఒకటో తేదిన కన్నబిడ్డల్లా మమ్మల్ని ఆప్యాయంగా పిలుస్తుంటారు. పెన్షన్ ఇచ్చేటప్పుడు వారు ఆనందంగా ఉండటం మాకు కూడా ఆనందం కలిగిస్తుంది.

– పి.అనిత, బైరివానిపేట, వలంటీర్, శ్రీకాకుళం రూరల్ మండలం

సేవలు భేష్..



ప్రతి నెలా ఒకటో తేదీనే వలంటీర్ మా ఇంటికి వలంటీర్ వచ్చి విత్తం తు పింఛన్ డబ్బులు అందించి ఆదుకుంటున్నారు. ఇతర ప్రభుత్వ పథకాలు సైతం ఇంటికి వచ్చి అందజేస్తున్నారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల గురించి ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నారు. బాగా సేవలు అందిస్తున్నారు.

– దుప్పాడ నరసమ్మ, పింఛన్ లబ్ధిదారు, కేశవరాయునిపురం

ధైర్యంగా సేవలు..



కరోనా సమయంలో ప్రజలందరూ ఇంటి నుంచి బయటకు రాకుండా బయపడుతున్నా సమయంలో ఒక్క వలంటీర్లే ధైర్యంగా బయటకు వచ్చి సేవలందించారు. మా గ్రామంలో కరోనా సమయంలో ప్రతి ఇంటికీ వెళ్లి ఫీవర్, వ్యాక్సినేషన్ సర్వేలు చేసి కరోనా కట్టడికి మావంతు కృషి చేశాం.

– వి.హేమలత, వలంటీర్, కోటపాలెం, రణస్థలం మండలం

సేవలు సద్వినియోగం చేసుకోండి



కులధ్రువీకరణ పత్రాన్ని అందిస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం రూరల్/ శ్రీకాకుళం పీఎన్ కాలనీ: ప్రభుత్వ సేవలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం రూరల్ మండల పరిధిలోని గూడెం, నగర పరిధిలోని బాకర్‌సాహేబ్‌పేట, డైమండ్ పార్కు వద్ద మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాయ ఆయన మాట్లాడుతూ ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే అవకాశం లేకుండా సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల ధ్రువపత్రాలను ప్రజల వద్దకే అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు హామీలు ఇచ్చి ఆచరణలో వదిలేశారని, ఈ ప్రభుత్వం ప్రతి హామీని అమలు చేసిందని చెప్పారు. రాష్ట్ర ప్రజల సంక్షేమాభివృద్ధి కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనే మళ్లీ గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబటి నిర్మల, పీఏసీఎస్ చైర్మన్ మూకళ్ల తాతబాబు, మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి జనార్దన్ రావు తదితరులు పాల్గొన్నారు.

గెస్ట్ ఫ్యాకల్టీ వేతనం పెంపు

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో గెస్ట్ ఫ్యాకల్టీ వేతనం పెంచుతూ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఫ్యాకల్టీ సభ్యులు వర్సిటీ పరిపాలన కార్యాలయంలో వీసీని కలిసి మంగళవారం కృతజ్ఞతలు తెలియజేశారు. 30 మంది విశ్వవిద్యాలయంలో గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేస్తున్నారు. గతంలో ఒక సబ్జెక్టు సిలబస్ పూర్తి బోధనకు రూ.20వేలు అందజేయగా.. ప్రస్తుతం రూ.45 వేలుగా పెంచారు. ప్రాక్టికల్స్‌కు గతంలో రూ. 5 వేలు అందజేయగా, ప్రస్తుతం రూ. 15 వేలుగా పెంచారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సీహెచ్ఏ రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపాళ్లు ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్య, ప్రొఫెసర్ చింతాడ రాజశేఖర్, డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ ఎస్.ఉదయ్‌భాస్కర్ ఉన్నారు.

ఆ మాటలను పట్టించుకోవద్దు

- కన్నబిడ్డల్లా సేవలందించే వారే వలంటీర్లు
- మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం రూరల్/ పీఎన్ కాలనీ:

సమాజంలో కొందరు పనీపాటా లేకుండా ఉంటారని, అలాంటి వారు చేసిన ఆరోపణలు వలంటీర్లు పట్టించుకోవద్దని, మీరు చేసిన సేవలు ఏంటో 50 కుటుంబాలకు తెలుసునని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. మండలంలోని రాగోలు గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి జనార్దన్‌రావు, సర్పంచ్ గేదేల చెంగల్వరావు అధ్యక్షతన, నగరపరిధిలోని చంపాగల్లి వీధి లబ్ధిదారులతో శ్రీకాకుళం టౌన్ హాల్‌లో మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేషు అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ధర్మాన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలంటీర్లు అందించిన సేవలను కొనియాడుతూ కేంద్ర ప్రభుత్వమే కితాబునిచ్చిందన్నారు. గ్రామాలు, వార్డుల్లో వలెంటీర్లను ప్రజలు తిట్టినట్లు ఇంతవరకూ తన దృష్టికి రాలేదన్నారు. ప్రభుత్వ పథకాలు సజావుగా అందుతున్నాయంటే దానికి వలంటీర్ వ్యవస్థే కారణమన్నారు. కడుపున పుట్టకపోయినా కన్న బిడ్డల్లా ప్రతి కుటుంబానికి సేవలందిస్తున్నారని కొనియాడారు. జగనన్న సురక్ష పథకంలో భాగంగా 11 రకాల సేవలను ప్రజలకు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబటి నిర్మల, ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, పార్టీ నాయకులు యజ్జల గురుమూర్తి, బొబ్బాది చంద్రమౌళి, గుండ భాస్కరరావు, చల్లా రాజారావు, చల్లా శ్రీనివాస్, మెంటాడ స్వరూప్, మండవల్లి రవి, కోణార్క్ శ్రీను, ఈఓపీఆర్‌డీ ప్రకాశ్‌రావు, ప్రత్యేకాధికారి ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కులధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

ఉపాధ్యాయులకు సన్మానం

గార: బోధనలో ఉపాధ్యాయులు అందించిన సేవలు ప్రశంసనీయమని సర్పంచ్ పీస గోవింద రాజులు అన్నారు. కొర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం, మరో నలుగురు ఉపాధ్యాయులు బదిలీ నేపథ్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం హెచ్ఎం జ్యోతిలక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు దుర్గా వెంకటేశ్వరరావు, జి.రోహిణి, కె.తేజేశ్వరకుమార్, సీహెచ్.రమలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వై.వాసుదేవరావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్, సభ్యులు పాల్గొన్నారు,.



సత్కారం పొందిన ఉపాధ్యాయులతో సర్పంచ్

జగనన్న సురక్షతో పేదలకు మేలు

లావేరు: జగనన్న సురక్ష కార్యక్రమంతో పేదలకు ఎంతగానో మేలు కలుగుతుందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని మురపాక-1, గోవిందపురం సచివాలయాల వద్ద మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. పలువురు లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యక్రమం ద్వారా 11 రకాల సేవలను ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.దిలీప్‌చక్రవర్తి, ఎంపీడీఓ కె.సురేష్‌కుమార్, ఈవోపీఆర్‌డీ వి.విశ్వేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ నారాయణమూర్తి, ఎంఈఓ ఎల్.ఈశ్వరరావు, గోవిందపురం పంచాయతీ సర్పంచ్ పిల్లా రాము, ఎంపీటీసీ ఇజ్జాడ రాము, మురపాక-1 సచివాలయం కన్వీనర్ బాలి శ్రీనివాసనాయుడు, మాజీ ఎంపీటీసీలు శటికం రాంబాబు, పల్లి సూర్య నారాయణ, నాయకులు పెయ్యల లక్ష్మణరావు, లండ కిరణ్‌కుమార్, తేనేల విద్యాసాగర్, సురేష్‌కుమార్, వీఆర్‌వోలు శ్రీనివాసరావు, చిన్న, స్వామినాయుడు, కార్యదర్శులు ప్రసాద్, రామకృష్ణ, పాల్గొన్నారు.

జి.సిగడాం: మండలంలోని పెంట, సీతంపేట గ్రామ సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పాల్గొని లబ్ధిదారులకు ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి బి.వి.ప్రసాదరావు, తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు, ఎంపీడీఓ నిశ్చల, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ జోల వెంకటరమణ, సర్పంచులు పున్నాన సోనియా, బత్తుల స్వాతి, గేదెల మల్లిబాబు, ఎంపీటీసీ సభ్యురాలు మక్క శ్రీలత, గేదెల వరలక్ష్మి, మక్క శ్రీనివాసరావు, పున్నాన అక్కలనాయుడు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటిసాయి, పీఏసీఎస్ చైర్మన్ ఏర్నేన ప్రకాశరావు, వైస్ ఎంపీపీలు తోలేటి వెంకటరావు, మీసాల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



లావేరు: మురపాక-1 సచివాలయం వద్ద సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: మండలంలోని ఫరీదుపేట, సంతసీతారాంపురం, బుడగుట్లపాలెం గ్రామ సచివాలయం పరిధుల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కిరణ్ హాజరై ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మొదలవలస చిరంజీవి, జెడ్పీటీసీ, రాష్ట్ర మహిళా ఆర్థిక సహకార సంస్థ అధ్యక్షురాలు బల్లాడ హేమమాలిని, పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, సర్పంచ్‌లు కొత్తకోట పూర్ణచంద్రరావు, దుంప అప్పయ్యమ్మ, నాయకులు దుంప చిన్నా రెడ్డి, అంబటి రాంబాబు పాల్గొన్నారు.

రణస్థలం: కొండములగాం గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కిరణ్‌కుమార్ హాజరై ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, కొండములగాం గ్రామ నాయకులు గొర్లె అప్పలనాయుడు, రెడ్డి వాసు, కలిశెట్టి కన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు

గార: ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రతిఒక్కరికీ పథకాలు అందిస్తున్నామని, ఇంకా మిగిలిన వారికి పథకాలు అందాలన్నదే జగనన్న సురక్ష కార్యక్రమం ఉద్దేశమని డివిజనల్ అభివృద్ధి అధికారి ఎల్.వాసుదేవరావు అన్నారు. మంగళవారం అంపోలు-3, తోనంగి సచివాలయాల పరిధిలో ఎంపీపీ గొండు రఘురామ్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఆర్.వి.వి.ప్రసాదరావు, తహశీల్దార్ జెన్ని రామారావు, సర్పంచ్ గొండు జయరాం, సుగ్గు మధురెడ్డి, వమరవల్లి ఉదయభాస్కరరావు, ఎంపీడీఓ సంజీవ రమణయ్య, డిప్యూటీ తహశీలాందర్ సీహెచ్‌జీవీవీ ప్రసాదరావు, ఎంపీటీసీలు ముద్దాడ గోవిందరావు, పి. రామజోగి పాల్గొన్నారు.

గట్లపై మొక్కలు నాటాలి



అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

గార: వరిలో తెగుళ్ల నివారణకు గట్లపై కంది, బంతి వంటి మొక్కలు నాటాలని ప్రకృతి వ్యవసాయ విభాగం ఇన్‌చార్జి గణమ్మ అన్నారు. మంగళవారం రామచంద్రాపురం రైతు భరోసా కేంద్రంలో రైతులతో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీఆర్‌పీ ప్రమీల, లీడ్ ఫార్మర్ రుప్ప లలిత తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన హోంగార్డు కమాండెంట్

శ్రీకాకుళం క్రైమ్ : జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఎస్పీ జి.ఆర్.రాధికను విశాఖపట్నం రేంజ్ హోంగార్డు కమాండెంట్ యు.రామ్మోహనరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీకి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు

- గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కిరణ్

ఎచ్చెర్ల క్యాంపస్: గ్రామ సచివాలయం యూనిట్‌గా అర్హులందరికీ శత శాతం ప్రభుత్వ పథకాలు అందజేయటం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. కుప్పిలి గ్రామ సచివాలయం పరిధిలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరించారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ వలంటీర్లు కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలు అందజేశారని గుర్తు చేశారు. ప్రతి నెలా ఒకటో తేదీనే సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా వలంటీర్లపై విషం చిమ్మినా ప్రజలు మాత్రం తమ ఆత్మీయులుగా భావిస్తున్నారని తెలిపారు. దేశంలోనే ఈ వ్యవస్థ ఆదర్శంగా పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మొదలవలస చిరంజీవి, జెడ్పీటీసీ, రాష్ట్ర మహిళా ఆర్థిక సహకార సంస్థ అధ్యక్షురాలు బల్లాడ హేమమాలినీరెడ్డి, మాజీ ఎంపీపీ బల్లాడ జనార్దన రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు మాడుగుల మురళీధర్‌బాబా, సర్పంచ్ బల్లాడ ఇందుమతి, నాయకులు వెంకట అప్పారావు, నాగిరెడ్డి, కొత్తకోట సూర్యారావు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

రిమ్స్‌లో తాళం వివాదం

- మూడు గదుల తాళాలు అప్పగించని పాత ఆర్ఎంవో
- ఓ కార్పెంటర్ వద్ద ఉన్నా ఇచ్చేందుకు నిరాకరణ

శ్రీకాకుళం : రిమ్స్ ఆస్పత్రిలో మూడు గదులకు సంబంధించిన తాళాలను గత ఆర్ఎంవో డాక్టర్ శంకరరావు అప్పగించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రిమ్స్‌లో వివాదాస్పద సంఘటనలకు కారణమైన ఈయన్ను జిల్లా ఉన్నతాధికారులు ప్రభుత్వానికి సరెండర్ చేసిన విషయం తెలిసిందే. విధుల నుంచి వెళ్లిపోయిన సమయంలో చార్జ్‌ను అప్పగించాల్సి ఉంది. అయితే ఇన్‌చార్జి బాధ్యతలు తీసుకున్న డాక్టర్ సుభాషిణికి ఈయన చార్జ్ అప్పగించకపోగా ఆర్ఎంఓ కార్యాలయం, పీజీ విద్యార్థుల గది, ఆర్ఎంవో క్వార్టర్ తాళాలు ఇవ్వకుండా వెళ్లిపోవడంతో ప్రస్తుతం పరిపాలనాపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆర్ఎంవో కార్యాలయంలో రికార్డులన్నీ ఉండటం, మరికొన్ని గదులకు సంబంధించిన తాళాలు కూడా ఉండిపోవడంతో ప్రస్తుత ఆర్ఎంవో సుభాషిణి తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు.

ఓ కార్పెంటర్ వద్ద తాళాలు..

రిమ్స్‌లో కార్పెంటర్‌గా వ్యవహరిస్తున్న రమణ అనే వ్యక్తి వద్ద ఈ తాళాలున్నట్లు తెలుసుకుని ఆర్ఎంవో వద్ద ఉన్న సహచర వైద్యురాలు డాక్టర్ సాధన తాళాలిమ్మని అడుగగా రమణ నిరాకరించినట్లు రిమ్స్ ఉద్యోగులు చెబుతున్నారు. శంకరరావు చెబితేనే ఇస్తానని మొండిగా వ్యవహరిస్తూ ప్రతిరోజూ ఆర్ఎంవో గదిలో రమణ కొద్దిసేపు ఉంటున్నట్లు వారంటున్నారు. ఈ విషయమై రమణ వద్ద 'సాక్షి' ప్రస్తావించగా తనను ఎవ్వరూ తాళాలు అడగలేదని ఒకసారి చెప్పి.. మరోసారి డాక్టర్ సాధన తాళాలు అడిగినప్పుడు డాక్టర్ శంకరరావు ఫోన్ చేయాలని, ఆయన చెబితే ఇస్తానని అనగా, ఆవిడ ఫోన్ చేసేందుకు ఇష్టపడలేదని చెప్పారు. ప్రస్తుత ఆర్ఎంవో డాక్టర్ సుభాషిణి వద్ద ప్రస్తావించగా తాళాలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఇదే విషయాన్ని సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు.

అంబరాన్నంటిన సంబరాలు



అరసవల్లిలో కోలాటం



సాముగరిడి



అసిరితల్లి అమ్మవారు

ఆషాఢమాస మంగళవారం సందర్భంగా నగర పరిధిలోని పలు వీధుల్లో వారాల పండగ ఘనంగా నిర్వహించారు. అరసవల్లి, పాత శ్రీకాకుళం, హౌసింగ్ బోర్డు కాలనీ, కాకివీధి, జెడ్పీ ఎదురు కాలని, పెద్దరెల్లి వీధి, తురాయిచెట్టువీధి తదితర ప్రాంతాల్లో సంబరాలు అంబరాన్నంటాయి. అమ్మవారికి ముర్రాటలు సమర్పించారు. సాయంత్రం డప్పువాయిద్యాలు, కోలాటం, తప్పెటగుళ్లు, అమ్మవారి వేషాలతో ఊరేగింపు కొనసాగింది.

– శ్రీకాకుళం కల్చరల్/అరసవల్లి



కాకివీధిలో ముత్యాలమ్మతల్లికి పూజలు



కలశాలతో మహిళలు